

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం 2004-2026

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 17-10-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 177 రూ॥ 6.00






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888






## మాదాపూర్ సర్కిల్‌లో "డిసి"లీలలు?

# రంగనాథ్ "రక్షణ"..బాలకృష్ణ "భక్షణ"!?

రక్షించిన 400 కోట్ల భూముల ఫైల్ ఫోటోలు











# మాదాపూర్‌లో "400 కోట్ల"

# భూమిని విముక్తి చేసిన "హైడ్రా"

- అక్రమ నిర్మాణాలకు యదేచ్ఛగా అనుమతులు?
- "నేటిధాత్రి" మీద చిందులు, అధికారుల మీద "డిసి" నిందలు?
- అనుమతుల మీద రహస్య సమాచారాలు చేరవేస్తున్న వారెవరో తెలుసు?
- నన్నెవరూ ఏమీ చేయలేరు..నన్ను సాగనంప లేరు? తోటి అధికారులతో "డిసి" వ్యాఖ్యలు?
- రెడ్డి నాయకుల అంతు చూస్తాను..వారి బాగోతాలు బైట పెడతాను?
- మా కుల పత్రికల్లో నేనూ వార్తలు రాయించ గలను?
- ఇది మాదాపూర్ "డిసి" చేస్తున్న బెదిరింపులు?
- ప్రభుత్వ భూములను రక్షిస్తున్న "హైడ్రా" అధికారులు.
- అక్రమ నిర్మాణాలకు మునిసిపల్ అధికారులు అనధికారిక అనుమతులు?
- "400 కోట్ల" విలువగల రెండు ఎకరాల స్థలం ప్రభుత్వ స్వాధీనం చేసిన "హైడ్రా"!
- భూముల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలకు మునిసిపల్ అధికారుల అనధికారిక అనుమతులు?
- రెవెన్యూ శాఖ రంగంలోకి దిగే దాక పట్టించుకోని మునిసిపల్ శాఖ!

అక్రమ నిర్మాణాల ఫైల్ ఫోటోలు









- "హైడ్రా" కు రెవెన్యూ పిర్యాదు చేసే వరకు ఉపేక్షించిన మున్సిపల్ శాఖ!
- ఖాళీ స్థలంలో బ్లూ రేకులు ఏర్పాటు చేసినా మున్సిపల్ శాఖ కదల్లేదు!
- ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించిన సంగతి మునిసిపల్ అధికారులకు తెలియదా?
- అందులోనూ "డిసి" బాలకృష్ణ కు తెలియకుండా ఉంటుందా?
- మాదాపూర్ ఏరియాలో అనేక అక్రమ నిర్మాణాలు!
- మాకేం పాపం తెలియదన్నట్లు మున్సిపల్ అధికారుల ముచ్చట్లు?
- మున్సిపల్ అధికారుల సహకారం లేకుండా అక్రమ నిర్మాణాలు సాధ్యమా?
- అక్రమ నిర్మాణాలను ప్రశ్నిస్తే "డిసి" కే కోపం వస్తుందా?

**హైదరాబాద్, నేటిధాత్రి:**

అటు అతుకు పెట్టుకుంటూ వస్తుంటే, ఇటు పొతం పెట్టుకుంటూ పోయారని ఓ సా మెత. అంటే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడుకుంటూ వసోంది. ఆక్రమించబడిన భూములను హైడ్రా రక్షించుకుంటూ వస్తోంది. అదే సమయంలో మన్సిపల్ శాఖలో కొంత మంది అధికారులు అక్రమ భూముల్లో నిర్మాణాలకు పర్మిషన్లు ఇస్తున్నారన్న విమర్శలు హైదరాబాద్‌లో అనేకం వున్నాయి. ముఖ్యంగా మాదాపూర్ సర్కిల్‌లో జరుగుతున్నన్ని లీలలు ఎక్కడా జరడం లేదన్న ఆరోపణలు వున్నాయి. మాదాపూర్‌కు సర్కిల్‌కు చెందిన డిసి. బాలకృష్ణ మీద అనేక ఆరోపణలు వున్న సంగతి తెలిసిందే. మాదాపూర్‌లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే. నిబంధనలకు విరుద్దంగా సాగుతున్న నిర్మాణాలే? పైగా అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించి సాగిస్తున్న నిర్మాణాలు కూడా కనిపిస్తున్నాయి. గతంలో ప్రభుత్వ భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకొని అంతస్థుల మీద అంతస్థులు నిర్మాణాలు చేసుకున్న వారున్నారు. రియల్ వ్యాపారాలు సాగించి అమ్ముకున్న వాళ్లున్నారు. అమాకులను అన్యాయం చేశారు. నమ్మినందుకు రియల్ వ్యాపారులు ప్రజలను నట్టేట ముంచారు. వాళ్లకు దిక్కు దివానం లేకుండా చేశారు.

ప్రభుత్వ భూమలు ఆక్రమించుకున్న వారికి రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రిజిస్ట్రేషన్లు చేయడం , మున్సిపల్‌శాఖ అధికారులు నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వడంలో నగరంలో కొన్ని వేల అక్రమ నిర్మాణాలు వెలిశాయి. నగర పరిధిలోనే చెరువులు, కుంటలు, నాలాలు కూడా అక్రమించి బిల్డింగుల మీద బిల్డింగులు నిర్మాణం చేసుకున్నారు. ఓ వైపు అలాంటి వారిపై హైడ్రాకొరడా ఝుళిపిస్తుంటే, మరో వైపు మాదాపూర్ సర్కిల్‌లో అనేక అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై నేటిధాత్రి కథనాలు రాసింది. దాంతో మాదాపూర్ డిసి.చిందులు తొక్కారు. నేటిధాత్రి అంతు చూస్తానని అన్నారు. ఉద్యోగులతో మాకు పత్రికలున్నాయని చెప్పుకుంటూపోయారు. తనపై వచ్చిన వార్తలపై నిప్పులు తొక్కినంత పని చేశారు. సర్కిల్‌లో పనిచేసే ఉద్యోగులను డిసి. హెచ్చరించారు. ఉద్యోగులను కూడా అంతు చూస్తానని బెదిరింపులకు గురి చేశారు. ఏకంగా ఉ ద్యోగాలు కూడా తొలగిస్తానని కూడా హెచ్చరికలు జారీ చేశారు. మాదాపూర్ సర్కిల్‌లో డిసి చేసే అక్రమాలపై పత్రికలకు సమాచారం ఎలా చేరుతుందని ఉ ద్యోగులను ఆరా తీసే ప్రయత్నం చేశారు. అంతే కాకుండా నేటిధాత్రి దినపత్రికకు సమాచారం ఎవరు ఇస్తున్నారో కూడా తెలుసు. వాళ్ల అంతు చూస్తానని కూడా ఉద్యోగుల్లో భయం కల్పించే ప్రయత్నం చేశారు. పైగా మాదాపూర్ సర్కిల్ వివరాలు పత్రికలకు ఎవరు చేరవేస్తున్నారో? ఆ నాయకులు కూడా ఎవరో కూడా నాకు బాగా తెలుసు? వారి సంగతి కూడా చెప్పే సమయం తనకు వస్తుందని ఉద్యోగులతో డిసి అన్నట్లు కూడా సమాచారం. కొంత మంది రెడ్డి కులానికి చెందిన నాయకులు ఈ వార్తల వెనుక వున్నట్లు కూడా తనకు తెలుసని ఉద్యోగులతో డిసి. అన్నట్లు కూడా తెలుస్తోంది. మా కులానికి వున్న పత్రికలే ఎక్కువ. తెలంగాణలో మేజర్ పత్రికలన్నీ మా కులానికి చెందినవే? మా పత్రికల యాజమాన్యాలతో నాకు మంచి సంబంధాలే వున్నాయి. ఎవరైతే నాపై వార్తలు రాయిస్తున్నారో వాళ్లపై కూడా మా పత్రికల్లో వార్తలు రాయిస్తానని కూడా డిసి. హెచ్చరించినట్లు తెలిసింది. నాపై వార్తలు రాయించే కుట్రలు ఎవరు చేస్తున్నారో వారు ఏం రాయించుకున్నా తనను ఏం చేయలేరని కూడా డిసి అంటున్నట్లు సమాచారం. తనను సర్కిల్ నుంచి పంపించాలని చూస్తున్న వారికి ఆశలు నెరవేరవని కూడా డిసి ఉద్యోగులతో అన్నట్లు తెలిసింది. ఉన్నత స్దాయి ఉద్యోగుల అండదండలు తనకు పుష్కలంగా వున్నాయని డిసి అంటున్నారని సమాచారం? అందుకే మాదాపూర్ డిసి ఎన్ని అక్రమాలు చేసినా, ఎలాంటి అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినా ఉన్నతఅధికారులు పట్టించుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. డిసియే ఏకంగా తనకు ఉన్నతాధికారుల ఆశీస్సులున్నాయని చెబుతుంటే ఆయనపై చర్యలు తీసుకోవడానికి ఇష్టపడం లేదన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత కూడా మున్సిపల్ శాఖ మీద ముఖ్యంగా సర్కిల్‌లో వుండే డిసిల మీద కూడా వుందన్న సంగతి మర్చిపోతున్నట్లున్నారు. తాజగా మాదాపూర్‌లోనే హైడ్రా సుమారు రూ.400 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మాదాపూర్ ఖానామేట్‌లో హైడ్రా ఇటీవల ఓ భారీ ఆపరేషన్ నిర్వహించింది. 400 కోట్ల రూపాయల విలువైను భూమిని కొంత మంది కబ్జా దారులు ఆక్రమించారు. సుమారు రెండు ఎకరాలకు పైగా వున్న ఆ భూమిని హైడ్రా స్వాదీనం చేసుకొని ప్రభుత్వానికి అప్పగించింది. ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. నిజానికి ఇది మున్సిపల్ అధికారులు కాపాడిల్సిన భూమి. ఎక్కడ రెవిన్యూ శాఖ మీద అపవాదు వస్తుందో అని రెవిన్యూ అధికారులు ఆక్రమణకు గురైన రెండెకరాల భూమిని స్వాదీనం చేసుకోవాలని చూశారు. కాని ఆక్రమణ దారులు రెవిన్యూ అధికారుల నుంచి బెదిరింపులు మొదలయ్యాయి. ఈ భూమిని కబ్జా చేసిన వారికి కూడా ఇప్పటికే కోర్టులో కూడా చుక్కెదురైంది. ఆక్రమణకు గురైన స్థలం విషయంలో రెవిన్యూ శాఖ అధికారులు ఎంత ప్రయత్నం చేసినా, కబ్జా దారులనుంచి ప్రతిఘటనలు ఎదుర్కొన్నారు. రెవిన్యూ అధికారులు ఆ స్థలం చుట్టూ ప్రహారి నిర్మించాలని చూస్తే కూడా కబ్జా దారులు అడ్డుకున్నారు. పైగా ఆ భూమి చుట్టూ బ్లూ షీట్లు కూడా కబ్జా దారులు వేసుకున్నారు. అటు కోర్టులోనూ కబ్జా దారులు ఓడిపోయారు. కోర్టు దిక్కరణ చర్యలకు పాల్పడ్డారు. దాంతో రెవిన్యూ శాఖ ఈ సంగతిని వివరిస్తూ హైడ్రాకు పిర్యాధు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమీషనర్ రంగనాథ్ దగ్గరుండి పర్యవేక్షించారు. రెండెకరాల స్థలాన్ని హైడ్రా సిబ్బందితో స్వాదీనం చేసుకున్నారు. వెంటనే ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయించారు. అక్కడ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు. తాను అక్రమాలకు పాల్పడు, అక్రమార్కులకు మాదాపూర్ డిసి సహకరిస్తున్నారనే ఆరోపణలు వున్న సంగతి తెలిసిందే. మాదాపూర్ సర్కిల్‌లో రెండెకరాల ప్రభుత్వ స్థలం మాయమైన సంగతి డిసికి తెలియదా? డిసికి తెలియకుండానే ఆ భూమి ఆక్రమణ దారులు బ్లూషీట్లు వేసుకున్నారా? ఎక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయెూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించే మున్సిపల్ అధికారులు, డిసికి ఆ భూమి కనిపించలేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు విచ్చలవిడిగా మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. మాకు తెలియదని డిసి చెప్పగలరా? లేకపోతే అవన్నీ సక్రమ నిర్మాణాలే అనగలరా? డిసి నుంచి అనధికారిక అనుమతులు లేకుండా ఒక్క పిల్లర్ అయినా పడగలుతుందా? అని స్దానికులు అంటున్నారు.




నేటిధాత్రి ®
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 17-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 177 రూ॥ 6.00













# కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఎదుగుతున్న రేవంత్ రెడ్డి

## రాహుల్‌కు నమ్మకస్తుడైన ట్రబుల్ షూటర్



- జాతీయ వేదికలపై ఆయనకు పెరుగుతున్న ప్రాధాన్యత
- గోవా 'గోయ్ రాఖోన్న్ యాత్ర'కు స్వయంగా మల్లిఖార్జున ఖర్గే నుంచి ఆహ్వానం
- 2029 ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌ని ప్రకటించడంలో కీలకపాత్ర



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- ఘాటైన విమర్శలు, సెటైర్లు రేవంత్ శైలి
- కాంగ్రెస్ జాతీయ నిరసనల్లో కీలకపాత్ర
- రాష్ట్ర సమస్యలను జాతీయ వేదికలపైకి తీసుకెళ్లడంలో సక్సెస్
- జాతీయ వ్యూహకర్తలకు 'క్రౌడ్ పుల్లర్'గా రేవంత్
- రేవంత్ ఎదురుదాడి రాజకీయాలతో కాంగ్రెస్‌లో కొత్త జోష్
- కాంగ్రెస్‌కు రేవంత్ వంటి 'రఫ్ అండ్ టఫ్' లీడర్ చాలా అవసరం
- తెలంగాణ కాంగ్రెస్‌లో ఎదురులేదు



**హైదరాబాద్, నేటిధాత్రి:**
జాతీయ రాజకీయాల్లో మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వ్యూహంలో తెలంగాణ ముఖ్యమంత్రిఎ. రేవంత్ రెడ్డి ఒక శక్తివంతమైన 'నేషనల్ స్టార్ క్యాంపెయినర్'గా వేగంగా ఎదుగుతున్నారనేదితాజా రాజకీయ పరిణామాలను చూస్తే స్పష్టమవుతోంది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఒంటిచేత్తో విజయతీరాలకు చేర్చినప్పటి నుండి, జాతీయ వేదికలపై ఆయన ప్రాధా న్యత అంతకంతకూ పెరుగుతోంది. ఈ ఎదుగుదలకు కారణాలు అనేకం. తాజాగా జరిగిన గో వా 'గోయ్ రాఖోన్న్ యాత్ర' (అక్టోబర్ 11, 2026) లో రేవంత్ రెడ్డి స్వయంగా మాట్లాడుతూ.. దిల్లీ నిరసనల్లో బిజీగా ఉన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తరపున, ఏఐసీసీ అధ్యక్షుడుమల్లికార్జున ఖర్గే స్వయంగా ఫోన్ చేసి కోరడం వల్లే తాను గోవాకు వచ్చానని ప్రకటించారు. ఇది అధిష్ఠానం ఆయనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం. ఇటీవల వికారాబాద్ సమావేశంలో రాహుల్ గాంధీని ఒప్పించి, 2029 సార్వత్రిక ఎన్నికలకు 'ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించడంలో రేవంత్ కీలక పాత్ర పోషించారు. దీని ద్వారా అధిష్ఠా నం పట్ల తనకున్న విధేయతను జాతీయ స్థాయిలో చాటుకున్నారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో ఘాటైన విమర్శలు, సెటైర్లు వేయడంలో రేవంత్‌కు దేశవ్యాప్తంగా క్రేజ్ పెరుగుతోంది. గోవా సభలో బీజేపీని 'రావణుడి'తో, కాంగ్రెస్‌ను 'రాముడి'తో పోల్చడం, గోవా సీఎంను 'ప్రాపర్టీ సావంత్'అని ఎద్దేవా చేయడం వంటివి జాతీయ మీడియాలో హెడ్‌లైన్స్‌గా మారాయి. సార్వత్రిక ఎన్నికలసమయం నుంచే కేరళ (వయనాడ్, అలప్పుజ), కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, బిహార్, గుజరాత్, తమిళనాడు వంటి 7కు పైగా రాష్ట్రాల పీసీసీల నుండి రేవంత్ ప్రచారానికి రావాలని భారీగా ఆహ్వానాలు అందాయి.మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలోనూ కాంగ్రెస్ తరపున 40 మంది టాప్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో రేవంత్ రెడ్డి ప్రముఖంగా నిలిచారు.కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలే ప్రధాన ఆర్థిక మరియు వ్యూహాత్మక వనరులుగా ఉన్నాయి. సిద్ధరామయ్య, డి.కె. శివకుమార్‌లతో పాటు రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు హిందీ బెల్ట్ (ఉత్తరాది రాష్ట్రాలు) లోని తెలుగు ఓటర్లు, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల లో కాంగ్రెస్ తరపున ఓట్లను ఆకర్షించే ప్రధాన ముఖచిత్రంగా మారారు.గోవా కార్యక్రమం ముగిసిన వెంటనే ఆయన నేరుగా ఢిల్లీకి చేరుకుని, 'సర్' ఓటర్ల తొలగింపు అవకతవకలపై కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేపట్టిన జాతీయ స్థాయి నిరసనల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర సమస్యలను జాతీయ వేదికలపైకి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటున్నారు. ఒకప్పుడు ప్రాంతీయ నాయకుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు కాంగ్రెస్ జాతీయ వ్యూహకర్తలకు ఒక 'క్రౌడ్ పుల్లర్' (జనాన్ని ఆకర్షించే నేత) గా మారారు. ఎక్కడైతే ప్రాంతీయ పార్టీలను వాడుకుని బీజేపీ ఓట్లను చీల్చాలని చూస్తుందో (ఉదాహరణకు గోవా), అక్కడ రేవంత్ రెడ్డి మార్క్ "తె లంగాణ మోడల్ చేంజ్" సెంటిమెంట్‌ను కాంగ్రెస్ బలంగా ప్రయోగిస్తోంది. రాబోయే రోజుల్లో జాతీయ కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నిర్ణయాల్లో రేవంత్ రెడ్డి వాయిస్ మరింత బలపడనుందని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

### దూకుడు శైలి

రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో 'స్టార్ క్యాంపెయినర్'గా ఎదగడానికి ఆయనకు ఉన్న 'దూకుడైన ప్రసంగ శైలి', మరియు 'మాస్' ఇమేజ్ అత్యంత ప్రధానమైన ఆయుధాలుగా మారాయి.కాంగ్రెస్ పార్టీలో సాధారణంగా క్లాస్, సాఫ్ట్ లీడర్లు ఎక్కువగా ఉంటారనే ముద్ర ఉంది. కానీ రేవంత్ రెడ్డి శైలి ఇందుకు పూర్తిగా భిన్నం. ప్రత్యర్థులపై ఆయన చేసే అటాకింగ్ పాలిటిక్స్ జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కు ఒక కొత్త జోష్‌ను ఇస్తున్నాయి. ఈ అంశాన్ని విశ్లేషిస్తే కొన్ని ముఖ్యమైన విషయాలు కనిపిస్తాయి.బీజేపీకి బలమైన పట్టున్న రాష్ట్రాల్లో లేదా వారి సొంత వేదికలపైనే నిలబడి రేవంత్ రెడ్డి మాట్లాడే తీరు మాస్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. తాజాగా గోవా లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాని మోదీలను నేరుగా టార్గెట్ చేస్తూ.. "ప్రగల్భాలు పలకడం కాదు, చేతల్లో చూపించండి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి.గోవా సీఎం ప్రమోద్ సావంత్‌ను 'ప్రాపర్టీ సావంత్' అని పిలవడం, బీజేపీని 'రావణ సేన' తో పోల్చడం లాంటి ఇన్‌స్టెంట్ పంచ్‌లు మీడియాలో, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతాయి. ఈ విధమైన 'వన్–లైనర్స్' ఉత్తరాది రాష్ట్రాల్లోని యువతను కూడా ఆకర్షిస్తున్నాయి.రేవంత్ రెడ్డి ప్రసంగాలు ఎప్పుడూ లెక్చర్‌లా కాకుండా, సా మాన్య ప్రజలతో నేరుగా మాట్లాడుతున్నట్లు ఉంటాయి. పర్యావరణం, డ్రగ్స్ మాఫియా, భూముల కబ్జా వంటి క్లిష్టమైన జాతీయ సమస్యలను కూడా చాలా సులభమైన, ఘాటైన భాషలోకి మార్చి సామాన్యుడికి అర్థమయ్యేలా చెప్తారు.తాను ఒక సాధారణ రైతు బిడ్డనని చెప్పుకుంటూ ప్రసంగాలు ప్రారంభించడం వల్ల ఇతర రాష్ట్రాల్లోని గ్రామీణ ఓటర్లు ఆయనకు త్వరగా కనెక్ట్ అవుతు న్నారు.తాను ఒక సాధారణ రైతు బిడ్డనని చెప్పుకుంటూ ప్రసంగాలు ప్రారంభించడం వల్ల ఇతరరాష్ట్రాల్లోని గ్రామీణ ఓటర్లు ఆయనకు త్వరగా కనెక్ట్ అవుతున్నారు.కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలు ఎక్కువగా సిద్ధాంతపరమైన, సున్నితమైన రాజకీయ ప్రసంగాలు చేస్తారు. కానీ క్షేత్రస్థాయిలో బీజేపీ లేదా ప్రాంతీయ పార్టీల 'మాస్ అటాక్'ను తిప్పికొట్టడానికి కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి లాంటి 'రఫ్ అండ్ టఫ్' లీడర్ అవసరం ఎంతైనా ఉంది. అందుకే మహారాష్ట్ర, జార్ఖండ్ లాంటి ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో రేవంత్ రెడ్డి సభలకు భారీ డిమాండ్ ఏర్పడుతోంది.రాజకీయాల్లో క్లాస్ లీడర్ల కంటే మాస్ లీడర్లకే జనాన్ని గుంజే శక్తి ఎక్కువ ఉంటుంది. రేవంత్ రెడ్డి తనకున్న ఈ 'దూకుడు' మరియు 'మాస్ అప్పీల్' ద్వారా కేవలం తెలంగాణ ముఖ్యమం త్రిగానే కాకుండా, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఒక నయా 'పొలిటికల్ బ్రాండ్'గా మారిపోయారు.

### గోవా ప్రజలను ఆకట్టుకున్న రేవంత్

తాజాగా ఆయన గోవా పర్యటనను పరిశీలిస్తే ఆయన వ్యవహారశైలి, మాట్లాడేతీరు జనాలను ఏవిధంగా ఆకట్టుకుంటున్నదీ స్పష్టంగా తెలుస్తుంది. 2026 అక్టోబర్ 11న (ఆదివారం) గోవాలో రేవంత్ ప్రత్యేక పర్యటన చేపట్టారు. గోవా కాంగ్రెస్ కమిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గోయ్ రాఖోన్న్ యాత్ర' లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గని, అక్కడి బీజేపీ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. గోవాలోని కున్కోలిమ్ నియోజకవర్గ పరిధిలోని చారిత్రాత్మక చీఫ్టె న్స్ స్మారకం వద్ద అమరవీరులకు రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి కున్కోలిమ్ బస్టాండ్ వరకు సాగిన సుదీర్ఘ కాంగ్రెస్ పాదయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గన్నారు. గోవా సంస్కఅతి, పర్యావరణం, స్థానిక భూములు మరియు గుర్తింపును కాపాడడమేలక్ష్యంగా 27 రోజుల పాటు సాగే ఈ యాత్రలో రేవంత్ రెడ్డి ప్రసంగం హైలైట్‌గా నిలిచింది.బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మరియు కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గోవాలోని స్థానిక భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపిస్తూ, ఆయన ప్రమోద్ సావంత్ కాదు, 'ప్రాపర్టీ సా వంత్' అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్‌కు మూలం గోవానేనని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రభుత్వం గోవాను డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా, ఒక 'డ్రగ్స్ స్టోర్'గా మార్చేసిందని మండిపడ్డారు. ప్రధాని మోదీ చెప్తున్న 'నషాముక్త్ భారత్' (వ్యసన రహిత భారత్) గోవాలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు.గోవా నుండితెలంగాణకు వస్తున్న డ్రగ్స్ సరఫరాను అడ్డుకోవడానికి తాము తెలంగాణలో ప్రత్యేకంగా 'ఈగల్‌ఫోర్స్' ను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల సంఘాన్ని వాడుకుంటూ సామాన్య ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని, దిల్లీలో దీని పై తాము పోరాడుతున్నామని చెప్పారు.గోవాలో ఆదివారం సాయంత్రం పాదయాత్ర, బహిరంగ సభ ముగిసిన వెంటనే రేవంత్ రెడ్డి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో నేరుగా దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. 'సర్?' ప్రక్రియ ద్వారా ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా దిల్లీలో జరగబోయే ఇండియా కూటమి భారీ నిరసన ప్రదర్శనలో పాల్గనడానికి ఆయన తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కలిసి దిల్లీ వెళ్లారు.ఈ పర్యటనను విశ్లేషిస్తే, రాబోయే గోవా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జాతీయ స్థాయి కాంగ్రెస్ వ్యూహంలో రేవంత్ రెడ్డి ఒక 'స్టార్ కాంపెయినర్' గా ఎదుగుతున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా పొరుగు రాష్ట్రాల నుంచి వస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌ను తెలంగాణ అంతర్గత భద్రతతో ముడిపెడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

### సౌత్–నార్త్ కనెక్టివిటీ

'జాతీయ స్థాయిలో పార్టీ అవసరాలను తీర్చడంలో రేవంత్ రెడ్డి నేతఅత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ముందుంటోంది. గతంలో రేవంత్ రెడ్డి స్వయంగా మాట్లాడుతూ "గాంధీ కుటుంబానికి గనుక ఆర్థిక అవసరాలు ఏర్పడితే, మా చేతులతో సొంతంగా రూ.వెయ్యి కోట్ల నుండి రూ.వేల కో ట్లు విరాళాల ద్వారా సేకరించి ఇచ్చే సామర్థ్యం, శక్తి తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలకు ఉంది" అని ప్రకటించడం జాతీయ స్థాయిలో తీవ్ర సంచలనం సఅష్టించింది.ఈ ఫండ్ వ్యూహంపైనే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నిధుల పరంగానే కాకుండా, ఉత్తరాది ఓటర్లను ఆకర్షించడానికి రేవంత్ రెడ్డి సరికొత్త 'పొలిటికల్ నెరేటివ్' (రాజకీయ వాదన) ను జాతీయ వేదికలపైకి తెచ్చారు.దేశంలో అత్యున్నత పదవులైన ప్రధానమంత్రి, రాష్ట్రపతి, హోంమంత్రి, రక్షణమంత్రి వంటివన్నీ ఉత్తరాది లేదా పశ్చిమ భారత నేతలకే దక్కుతున్నాయని, దక్షిణాదికి సరైన ప్రాధాన్యత లభించడం లేదని రేవంత్ రెడ్డి గొంతు ఎత్తారు. దీని ద్వారా దక్షిణాది రాష్ట్రాల న్నింటినీ కాంగ్రెస్ వైపు ఏకం చేసే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.జనాభా ప్రాతిపదికన పార్ల మెంట్ స్థానాలను పెంచితే, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా ప్రాధాన్యత కోల్పోతాయని, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు పెరిగిపోతాయని రేవంత్ రెడ్డి ప్రధానంగా హెచ్చరిస్తున్నారు. దీనిపై ఆయన ప్రధాని మోదీకి, ఇతర దక్షిణాది ముఖ్యమంత్రులకు లేఖలు రాస్తూ జాతీయస్థాయి పోరాటానికి నేతఅత్వం వహిస్తున్నారు.దేశ వికాసం కేవలం 'గుజరాత్–కేంద్రితంగా' సాగుతోందని రేవంత్ విమర్శిస్తున్నారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి దక్షిణాదిరాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యధిక పన్నుల రూపంలో సహకరిస్తున్నా, కేంద్రం నుంచి తిరిగివచ్చే నిధుల్లో అన్యాయం జరుగుతోందని ఆయన చెప్తున్న 'ఎకనామిక్ సెంటిమెంట్' దక్షిణాది ప్రాంతీయ పార్టీలను కూడా ఆలోచింపజేస్తోంది.ఇటీవల ఒక జాతీయ సదస్సులో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..."మేం ద్రావిడులం, శివ భక్తులం. ఉత్తరాది వారు రామ భక్తులు. బీజేపీ రాముడిని రాజకీయాల కోసం దొంగిలించింది. అందుకే ఉత్తరాదిన కాంగ్రెస్ కష్టపడుతోంది, కానీ దక్షిణాదిన సక్సెస్ అవుతోంది" అంటూ చేసిన వ్యాఖ్యలు సౌత్–నార్త్ కనెక్టివిటీలో ఆయన మార్క్ సరికొత్త సిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చాయి.

### రాహుల్‌కు నమ్మకస్తుడైన ట్రబుల్ షూటర్

జాతీయ రాజకీయాల్లో రాహుల్ గాంధీ వ్యూహాలకు అత్యంత నమ్మకస్థుడైన 'ట్రబుల్ షూటర్' (సమస్యలను పరిష్కరించే నేత) గా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గుర్తింపు పొందుతు న్నారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఏ రాష్ట్రంలో సంక్షోభం వచ్చినా లేదా అత్యవసరంగా ఒక పొలిటికల్ నెరేటివ్ నిర్మించాలన్నా రేవంత్ రెడ్డిని ముందుంచుతోంది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేల నుండి వచ్చే పిలుపునకు ఆయన తక్షణమే స్పందిస్తారు.దిల్లీ నిరసనల కారణంగా రాహుల్ గాంధీ రాలేకపోయిన పరిస్థితుల్లో, ఆయన ప్రతినిధిగా గోవా కాంగ్రెస్ బాధ్యతలను భుజాన వేసుకుని 'గోయ్ రాఖోన్న్ యాత్ర' విజయవం తం చేయడానికి రేవంత్ వెళ్లడం అధిష్ఠానం ఆయనపై ఉంచిన అపార నమ్మకానికి నిదర్శనం. జాతీయ స్థాయిలో బీజేపీ లేదా ఇతర ప్రతిపక్షాలు రాహుల్ గాంధీని టార్గెట్ చేసినప్పుడు, దక్షిణాది నుండి అత్యంత బలంగా కౌంటర్ ఇచ్చే నేత రేవంత్ రెడ్డి. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్‌నిరసనల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..."రాహుల్ గాంధీ సిద్ధాంతాలకు, ఆయన ఆదేశాలకు వ్యతిరేకంగా ఎవరు వచ్చినా వారికి తెలంగాణలో రాజకీయ భవిష్యత్తు ఉండదు" అని చేసిన వ్యాఖ్యలు ఆయనకున్న విధేయతను చాటాయి. రాహుల్ గాంధీకి ఎలాంటి వ్యక్తిగత ఎజెండా లేదని, దేశ ప్రయోజనాలే ఆయన టాప్ ప్రయారిటీ అని రేవంత్ జాతీయ వేదికలపై బలంగా ప్రచారం చేస్తున్నారు.హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థల వైఖరిపై లేదా ఓటర్ల జాబితా అవకతవకలపై ('సర్' ప్రక్రియ) వివాదం నడుస్తున్న తరుణంలో, అధిష్ఠానం పిలుపు మేరకు తెలంగాణ కాంగ్రెస్ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఏకం చేసి అక్టోబర్ 12న దిల్లీలో భారీ నిరసన చేపట్టడం ద్వారా రేవంత్ తన 'ట్రబుల్ షూటింగ్' కెపాసిటీని నిరూపించు కున్నారు. రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ అగ్రనేతల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను జాతీయ స్థాయిలో ఖండిస్తూ, కేడర్‌లో ధైర్యం నింపే బాధ్యతను ఆయన తీసుకుంటున్నారు.దేశంలో రాజ్యాంగ విలువలను రక్షించాలన్నా, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలన్నా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఒక చారిత్రక అవసరమని రేవంత్ రెడ్డి పదే పదే చెప్తున్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో 'ఇండియా' కూటమి తరఫున రాహుల్‌ను పీఎం అభ్యర్థిగా నిలబెట్టే వ్యూహానికి దక్షిణాది నుండి పూర్తి రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారు.గతంలో కాంగ్రెస్ అధిష్ఠానం కేవలం అహ్మద్ పటేల్ లేదా డి.కె. శివకుమార్ వంటి నేతలను మాత్రమే 'ట్రబుల్ షూటర్స్'గా చూసేది. కానీ ఇప్పుడు దక్షిణాదిలో కాంగ్రెస్‌కు తిరుగులేని విజయాన్ని అందించిన రేవంత్ రెడ్డిని, రాహుల్ గాంధీ తన అత్యంత నమ్మకమైన రాజకీయ సైనికుడిగా వాడుకుంటున్నారు. ప్రత్యర్థుల వ్యూహాలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టడంలో రేవంత్ రెడ్డి చూపిస్తున్న చొరవ ఆయనను జాతీయ కాంగ్రెస్‌లో అత్యంత కీలకమైన 'సంక్షోభ నివారకుడి'గా నిలబెడుతోంది.

### తెలంగాణ కాంగ్రెస్‌లో తిరుగులేని నేత

తెలంగాణ కాంగ్రెస్‌లో ఒకప్పుడు 'వలస నేత'గా అడుగుపెట్టిన ఎ. రేవంత్ రెడ్డి, నేడు పార్టీలో ఎవరికీ 'ఎదురులేని తిరుగులేని సుప్రీం లీడర్'గా ఎదిగిన తీరు ఒక సంచలనం.సీనియర్ల ఆధిపత్యం, అంతర్గత కుమ్ములాటలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే కాంగ్రెస్ పార్టీని తన గుప్పిట్లోకి తెచ్చు కుని, ఒంటిచేత్తో పార్టీని అధికారంలోకి తీసుకురావడం ద్వారా ఆయన తెలంగాణ కాంగ్రెస్‌లో అప్రతిహాత శక్తిగా మారారు.రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చినప్పుడు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి, వి. హనుమంతరావు వంటి కాంగ్రెస్ సీనియర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయనను 'వలస లీడర్' (టీడీపీ నుండి వచ్చిన వ్యక్తి) గా ముద్ర వేసే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి వీరి విమర్శలకు మీడియా ముందర సమాధానం చెప్పకుండా, అధిష్ఠానం (రాహుల్ గాంధీ) మద్దతును పూర్తిగా తనవైపు తిప్పుకున్నారు. క్షేత్రస్థాయిలో కష్టపడే వారికే పదవు లు ఇస్తూ, పార్టీలో గ్రూపు రాజకీయాలకు ఆస్కారం లేకుండా చేశారు.అధికారంలోకి వచ్చాక భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి సీనియర్లకు కీలకమైన మం త్రి పదవులు ఇచ్చి అందరినీ శాంతింపజేశారు. నేడు తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి నా యకత్వాన్ని ప్రశ్నించే ధైర్యం ఏ సీనియర్ నేతకూ లేదు. రేవంత్ రెడ్డికి ఎదురులేని ఇమేజ్ రావడానికి ప్రధాన కారణం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన చారిత్రాత్మక విజయం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల అజేయ పాలనకు రేవంత్ రెడ్డి తన దూకుడైన ప్రచారంతో బ్రేక్ వేశారు.రాష్ట్రవ్యాప్తంగా వందలాది కిలోమీటర్ల పాదయాత్రలు, బహిరంగ సభలు నిర్వహించి, కాంగ్రెస్ శ్రేణుల్లో "మేం గెలవగలం" అనే నమ్మకాన్ని నింపారు. ఈ విజయం ఆయనను కేవలం ఒక లీడర్‌గా కాకుండా, కాంగ్రెస్ పార్టీని బతికించిన 'రక్షకుడిగా' మార్చేసింది. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి మరింత దూకుడు పెంచారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 10 మందికి పైగా ఎమ్మెల్యేలను, పలువురు ఎంపీలు, మేయర్లను కాంగ్రెస్‌లోకి లాగడం ద్వారా కేసీఆర్ కోటను బద్దలు కొట్టారు. అటు లోక్‌సభ ఎన్నికల్లోనూ తెలంగాణలో బీజేపీ పుంజుకోకుండా కాంగ్రెస్ సీట్లను భారీగా పెంచగలిగారు. నిరంతరం పొలిటికల్ అటాకింగ్ మోడ్‌లో ఉం టూ ప్రతిపక్షాలకు కోలుకునే అవకాశం ఇవ్వకపోవడం రేవంత్ ప్రత్యేకత. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలో ఉన్న తరుణంలో తెలంగాణ వంటి కీలక రాష్ట్రంలో విజయం అందించి, పార్టీకి కొండంత ఆర్థిక, రాజకీయ బలాన్ని ఇచ్చిన రేవంత్ రెడ్డి అంటే రాహుల్ గాంధీకి ప్రత్యేకమైన గౌరవం ఉంది. దిల్లీ పెద్దల ఆశీస్సులు వంద శాతం ఉండటం వల్లే, స్థానికంగా ఎలాంటి అ సంతఅప్తి తలెత్తినా రేవంత్ రెడ్డి దానిని చాలా సులభంగా అధిగమించగలుగుతున్నారు. ఆయన తీసుకునే ప్రతి రాజకీయ నిర్ణయానికి ఏఐసీసీ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్‌అంటే పది మంది లీడర్లు, వంద గ్రూపులు అనే విమర్శ ఉండేది. కానీ ఈరోజు తెలంగాణ కాం గ్రెస్ అంటే "ఒక్కడే లీడర్.. ఆయనే రేవంత్ రెడ్డి" అనే స్థాయికి పార్టీని తీసుకువచ్చారు. క్షేత్ర స్థాయిలో మాస్ ఫాలోయింగ్, దిల్లీలో అధిష్ఠానం అండ ఉండటంతో ప్రస్తుతానికి తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డికి ఎదురు నిలిచే నాయకుడే లేరని చెప్పవచ్చు.



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



శనివారం 17-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 177 రూ॥ 6.00


# ఆంధ్రలో జలపండుగ..తెలంగాణలో కరువు ఎందుకు?

## -రైతులు కష్టాల్లో ఉంటే ఎల్‌నినో పేరుతో చేతులెత్తేస్తారా? కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం



- 70 కి.మీ. దూరంలో మహబూబ్‌నగర్‌కు నీళ్లివ్వలేరా?
- 700 కి.మీ. దూరంలోని కుప్పం వరకు నీళ్లెలా తీసుకెళ్లారు?
- సింగరేణి నుంచి కరెంట్ కొనుగోళ్ల వరకు కుంభకోణాలే.. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

వరంగల్ / హైదరాబాద్, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్‌లో జలపండుగ.. తెలంగాణలో కరువు పరిస్థితులు ఎందుకని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. వందల కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. తెలంగాణలో మాత్రం సాగునీటి అవసరాలను తీర్చలేకపోతోందని విమర్శించారు. రాష్ట్రంలో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోయలేదని, ఫలితంగా పంటలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. ఎల్‌నినోను సాకుగా చూపుతూ ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించుకోరాదని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

### సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

సింగరేణిలో కుంభకోణాలు జరుగుతున్నాయని తాను చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియా ముందు మాట్లాడటం కాదని, దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ప్రతిపాదిత విదేశీ బొగ్గు కొనుగోళ్ల వ్యవహారంపైనా న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర వ్యవహారాలపైనా విచారణ చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి బంధువులకు సంబంధించినవిగా తాను ఆరోపిస్తున్న వ్యవహారాలపైనా విచారణ జరపాలని అన్నారు. ఈ ఆరోపణలను ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

### విదేశీ బొగ్గు కొనుగోళ్లలో కమీషన్ల కోసమేనా?

సింగరేణిలో టన్ను బొగ్గు సుమారు రూ.3,800కు లభిస్తుండగా, విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటే టన్నుకు రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు ఖర్చవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. అధిక ధరలకు విదేశీ బొగ్గు కొనుగోలు చేయడం వెనుక కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించారు. సింగరేణి ఉత్పత్తిని తగ్గించి, దిగుమతుల వైపు మొగ్గు చూపుతున్నారని విమర్శించారు. గతంలో తెలంగాణకు 24 గంటల విద్యుత్ సరఫరాలో సింగరేణి కీలక పాత్ర పోషించిందని, ఇప్పుడు అదే సంస్థను ప్రభుత్వం బద్నాం చేస్తోందని మండిపడ్డారు.

### కరెంట్ కొనుగోళ్లలోనూ ద్వంద్వ వైఖరి

గతంలో ఛత్తీస్‌గఢ్ నుంచి యూనిట్ విద్యుత్‌ను రూ.3.90కు కొనుగోలు చేసినప్పుడు కుంభకోణమంటూ ఆరోపించిన కాంగ్రెస్.. ఇప్పుడు యూనిట్‌కు రూ.15 వరకు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేయాలని చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. విద్యుత్ కొనుగోళ్లపై గతంలో విచారణ కమిషన్ ఏర్పాటు చేసి తమ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉండటంతోపాటు సాగునీటి ప్రాజెక్టులకు విద్యుత్ అవసరమని, అలాంటి పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాలో కోతలు రైతులకు ఇబ్బందులు కలిగిస్తాయని అన్నారు. సింగరేణికి బకాయిలు పేరుకుపోయాయని, బొగ్గు సరఫరా విషయంలోనూ సంస్థపై నిందలు వేస్తున్నారని విమర్శించారు.

### కాళేశ్వరం నీటిని ఎందుకు వినియోగించలేదు?

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోయాలని ఆరు నెలల ముందే తమ పార్టీ ప్రభుత్వాన్ని కోరిందని కేటీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వద్దకు వెళ్లి వృథాగా కిందికి పోతున్న నీటిని ప్రజలకు చూపించామని చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వం నీటిని వినియోగించలేదని ఆరోపించారు. సుమారు వెయ్యి టీఎంసీల నీటిని సముద్రంలోకి వదిలేశారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని ఎత్తిపోస్తే గతంలో కాంగ్రెస్ చేసిన ఆరోపణలు తప్పని తేలిపోతాయనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కేటీఆర్ ఆరోపించారు.

### ఎల్‌నినో పేరుతో చేతులెత్తేస్తారా?

రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని, సాగునీటితోపాటు తాగునీటి సమస్యలు మొదలయ్యాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసి ఉంటే రైతులకు కొంత ఉపశమనం లభించేదని అన్నారు. నీటిని వినియోగించకుండా ఇప్పుడు ఎల్‌నినో ప్రభావాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం చేతులెత్తేస్తోందని విమర్శించారు. కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు.

### ఆంధ్రకు నీళ్లు.. తెలంగాణకు క్రాప్ హాలిడేనా?

ఆంధ్రప్రదేశ్‌లో కుప్పం వరకు నీటిని తరలిస్తున్నారని, పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు సహా వివిధ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో నీటి అవసరాలను తీర్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. వందల కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు నీటిని తీసుకెళ్తున్నప్పుడు, సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహబూబ్‌నగర్ ప్రాంతానికి నీటిని అందించలేకపోవడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ప్రవహించే నీటితో ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టులు నిండుతుంటే, ఇక్కడ మాత్రం పంటలకు నీరు లేక క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి ఎందుకొచ్చిందని నిలదీశారు.

### రైతులను ఆదుకోవాలి

రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రం సంక్షోభ పరిస్థితుల్లో ఉందని కేటీఆర్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించి రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరా, సింగరేణి బొగ్గు ఉత్పత్తి, విదేశీ బొగ్గు కొనుగోళ్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు



- ఎన్నికల సంఘంపై వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య వ్యవస్థలను బెదిరిస్తారా?
- దమ్ముంటే ఎన్నికల్లో గెలవాలి.. ఓటు చోరీ ఆరోపణలను ఖండించిన కిషన్‌రెడ్డి
- ధోవల్‌ను రాజకీయ వివాదాల్లోకి లాగొద్దు.. కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి విమర్శలు

# రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా?

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులను లక్ష్యంగా చేసుకుని రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలను తప్పుబట్టారు. దేశంలో రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను వదిలిపెట్టబోమంటూ రాహుల్ వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఒత్తిడి తెచ్చేలా వ్యవహరించకుండా, ఎన్నికల్లో గెలిచి ప్రజల మద్దతు నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

### ఓటు చోరీ ఆరోపణలను ఖండించిన కిషన్‌రెడ్డి

దేశంలో ఓటు చోరీ జరగలేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు చోరులకు ఎప్పుడూ ఓటు వేయరని వ్యాఖ్యానించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ ఘన విజయాలు సాధించిందని గుర్తుచేశారు. ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు.

### ధోవల్‌ను రాజకీయాల్లోకి లాగడం సరికాదు

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌ను రాజకీయ వివాదాల్లోకి లాగడాన్ని కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. దేశ యువత హృదయాల్లో ధోవల్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఆయన పేరు చెబితేనే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడతాయని వ్యాఖ్యానించారు. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వివాదాస్పదం చేయడం తగదని కాంగ్రెస్‌కు హితవు పలికారు.

### ఎన్నికల సంఘంపై రాజకీయ పోరు

ఓటర్ల జాబితాల సవరణ, ఓటు చోరీ ఆరోపణలు, ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి తప్పుబట్టగా, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై కాంగ్రెస్ లేవనెత్తుతున్న ప్రశ్నలు రాజకీయ చర్చకు కేంద్రంగా మారాయి.

# తెలంగాణకు కేంద్రం చేయూత.. తుమ్మల కీలక వినతులు!

## కిషన్‌రెడ్డితో భేటీ.. బొగ్గు, యూరియా నుంచి రైల్వే ప్రాజెక్టుల వరకు విజ్ఞప్తులు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు మహానది బొగ్గు కేటాయించాలని, రాష్ట్రానికి నిరంతర యూరియా సరఫరా చేయాలని, ఆర్ఎఫ్‌సీఎల్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని, సత్తుపల్లి బొగ్గు బ్లాక్-ని సింగరేణికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటును వేగవంతం చేయడంతో పాటు సత్తుపల్లి-కొవ్వూరు, పెనుబల్లి-కొండపల్లి, పాండురంగాపురం-మల్కన్‌గిరి రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు, పనుల వేగవంతానికి కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు.

# ఎల్‌నినోపై సినీ పరిశ్రమ సహకారం

- ప్రభుత్వానికి అండగా నిలుస్తాం.. ఎల్‌నినో ప్రభావం తగ్గేవరకు తోడ్పాటు
- సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునకు అక్కినేని నాగార్జున స్పందన



హైదరాబాద్, నేటిధాత్రి:
ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సినీ పరిశ్రమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున తెలిపారు. ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కోవడంలో సామాన్య ప్రజల నుంచి పారిశ్రామికవేత్తల వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునకు ఆయన స్పందించారు.
ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, ఇది ఎంతకాలం కొనసాగుతుందో స్పష్టత లేదని నాగార్జున పేర్కొన్నారు. రానున్న కాలంలో దీని ప్రభావం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

### సినీ పరిశ్రమ తరఫున తోడ్పాటు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సినీ పరిశ్రమ తన వంతు సహకారం అందిస్తుందని నాగార్జున స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావం తగ్గేవరకు ప్రభుత్వానికి అండగా నిలుస్తామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యం వల్ల తలెత్తే పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం చేపట్టే చర్యలకు ప్రజలు, వివిధ రంగాల ప్రముఖులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# కార్మికులు చనిపోతే కేసీఆర్‌కు పట్టదా?

- గనులకెళ్లని నేతలకు కార్మికులపై ప్రేమెందుకు?
- కేటీఆర్ గడ్డం పెంచితే ఏం లాభం?



జగిత్యాల, నేటిధాత్రి:
సింగరేణి కార్మికుల విషయంలో బీఆర్ఎస్ నేతలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో కార్మికులు చనిపోయినా కేసీఆర్ పట్టించుకోలేదని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ ఎప్పుడైనా గనులను పరిశీలించారా? అని ప్రశ్నించారు. కేటీఆర్ గడ్డం పెంచుకుని సింగరేణికి వస్తే ఏం ప్రయోజనమని వ్యాఖ్యానించారు.
కాళేశ్వరం ప్రాజెక్టుపై జీవన్‌రెడ్డి గతంలో చేసిన విమర్శలను గుర్తుచేశారు. హోంమంత్రిని గేటు బయటే ఆపిన కేసీఆర్‌కు, మంత్రులు, ఎమ్మెల్యేలను తన పక్కన కూర్చోబెట్టుకునే సీఎం రేవంత్‌రెడ్డికి మధ్య తేడా ఉందని పేర్కొన్నారు.

# మోహినీ అవతారంలో జగన్మోహనాకారుడిగా మలయప్పస్వామి దర్శనం!

## ఐదో రోజు బ్రహ్మోత్సవాల్లో కనువిందు చేసిన స్వామివారి అలంకారం



తిరుమల, నేటిధాత్రి:
కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజు శుక్రవారం శ్రీ మలయప్పస్వామి మోహినీ అవతారంలో జగన్మోహనాకారుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. మరో తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామివారు అలంకృతులై భక్తులకు అభయమిచ్చారు.
మోహినీ అవతారం జగత్తును ఆవహించిన మాయామోహాలకు అతీతంగా భగవంతుని తత్త్వాన్ని గ్రహించాలనే ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తుందని అర్చకులు వివరించారు.
ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జానకీ దేవి, రంగశ్రీ, ఆనంద సాయి, దర్శన్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌తో ఓటు హక్కు తొలగించే ప్రయత్నం!



- పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.. మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు
- పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషి

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పట్టభద్రులంతా తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పట్టభద్రులు ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముందుకు రావాలని సూచించారు. ఓటు హక్కు నమోదు ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై తాము వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

### పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించినట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియతోపాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులతో చర్చించినట్లు వెల్లడించారు.

### ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదుల సమస్యలపై దృష్టి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించిందని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్‌రెడ్డి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రులంతా ఓటు హక్కును నమోదు చేసుకోవడంతోపాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# పోలీసు బదిలీల్లో అవినీతి ఆరోపణలు.. ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్!



- డీఐజీ కార్యాలయ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్‌పై వేటు
- విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో చర్యలు

వరంగల్, నేటిధాత్రి:
భద్రాద్రి జోన్ వరంగల్ డీఐజీ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. పోలీసు సిబ్బంది బదిలీల వ్యవహారంలో అవినీతికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన అధికారులు.. ఆరోపణలు రుజువు కావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.
హనుమకొండ జిల్లా సుబేదారిలోని భద్రాద్రి జోన్ వరంగల్ డీఐజీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న యుగంధర్, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డిపై పోలీసు సిబ్బంది బదిలీల విషయంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.

### విచారణ అనంతరం చర్యలు

ఈ వ్యవహారంపై భద్రాద్రి జోన్ డీఐజీ ఎన్.శ్వేత విచారణ జరిపించారు. విచారణలో ఇద్దరు ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు శాఖలో బదిలీల వ్యవహారంలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో తీసుకున్న ఈ చర్యలు చర్చనీయాంశంగా మారాయి.

# నిరసనలతో వ్యాపారాలకు నష్టం.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు!


నిరసనలతో వ్యాపారాలకు నష్టం.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు!




ఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలు, ఆందోళనలతో వ్యాపారాలు దెబ్బతింటున్నాయన్న పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వ్యాపారాలకు అక్రమంగా అంతరాయం కలిగితే కోర్టు జోక్యం చేసుకుంటుందని స్పష్టం చేసింది. అయితే తక్షణ ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం.. తదుపరి విచారణను అక్టోబర్ చివరి వారానికి వాయిదా వేసింది.
సీజేపీ నిరసనల నేపథ్యంలో సెంట్రల్ పార్క్‌ను మూసివేయాలని న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్‌డీఎంసీ) ఆదేశించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ కోర్టును ఆశ్రయించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్‌పై విచారణ చేపట్టింది. పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో మార్కెట్లు మూతపడితే చిన్న వ్యాపారులు, చిరు వ్యాపారులు, హమాలీల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేసింది.

### రూ.2 వేల కోట్ల నష్టం

కన్నాట్ ప్లేస్ మార్కెట్‌లో ఒక్కరోజు నిరసనల వల్ల సుమారు రూ.200 కోట్ల వ్యాపారం దెబ్బతింటోందని పిటిషనర్లు పేర్కొన్నారు. అక్టోబర్ 10 నుంచి ఇప్పటివరకు వర్తకులు రూ.2,000 కోట్ల నష్టాన్ని చవిచూశారని తెలిపారు. 2026 అక్టోబర్ నుంచి 2027 జనవరి వరకు ప్రధాన మార్కెట్లలో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, వాణిజ్య ప్రాంతాలకు దూరంగా నిరసనలకు ప్రత్యేక ప్రదేశాలు కేటాయించాలని కోరారు. నిరసన హక్కు, వ్యాపార హక్కుల మధ్య సమతుల్యత ఉండేలా ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వమే కారణమంటున్న సీజేపీ

మరోవైపు, శాంతియుత నిరసనల వల్ల వ్యాపారాలకు నష్టం జరగదని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే పేర్కొన్నారు. ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, రవాణాపై ఆంక్షలు విధించడం వల్లే నగరంలో వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఎక్స్ వేదికగా విమర్శించారు. పండుగల సీజన్‌లో నిరసనలు, వ్యాపార నష్టాల అంశం ఢిల్లీ వాణిజ్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# Revanth Reddy is emerging as a star campaigner for the Congress.



- A trusted troubleshooter for Rahul Gandhi.
- His prominence is growing on national platforms.
- Personally invited by Mallikarjun Kharge to Goa's 'Goy Rakhonn Yatra'.
- Played a key role in projecting Rahul Gandhi as the INDIA bloc's Prime Ministerial candidate for 2029.
- Known for a style characterized by sharp criticism and biting satire.
- Plays a pivotal role in national-level Congress protests.
- Successful in bringing state issues to the national stage.
- Regarded by national strategists as a 'crowd-puller'.
- His aggressive, counter-attack style of politics has injected new energy into the Congress.
- The Congress greatly needs a 'rough and tough' leader like Revanth.
- Unrivaled within the Telangana Congress.







**Neti Dhathri, Hyderabad :**
Recent political developments clearly indicate that Telangana Chief Minister A. Revanth Reddy is rapidly emerging as a powerful 'national star campaigner' within national politics and the Congress party's strategic framework. Ever since he single-handedly steered the Congress to victory in the 2023 Telangana Assembly elections, his stature on national platforms has been steadily rising. There are several reasons for this rise. Speaking at the recent 'Goy Rakhonn Yatra' in Goa (October 11, 2026), Revanth Reddy revealed that he had come to Goa at the personal request of AICC President Mallikarjun Kharge, acting on behalf of Leader of the Opposition in the Lok Sabha, Rahul Gandhi, who was occupied with protests in Delhi. This serves as a testament to the trust the party high command places in him. Revanth played a pivotal role in persuading Rahul Gandhi at a recent meeting in Vikarabad and advocating for his declaration as the 'INDIA' alliance's Prime Ministerial candidate for the 2029 general elections; through this, he demonstrated his loyalty to the high command on a national stage. Revanth is gaining nationwide popularity for his distinctive style of delivering sharp criticism and satire against his opponents. His remarks at the Goa meeting—such as comparing the BJP to 'Ravana' and the Congress to 'Rama', and mocking the Goa Chief Minister as 'Property Sawant'—made headlines in the national media. Since the time of the general elections, Revanth has received numerous invitations to campaign from the Pradesh Congress Committees (PCCs) of over seven states, including Kerala (Wayanad, Alappuzha), Karnataka, Maharashtra, Andhra Pradesh, Bihar, Gujarat, and Tamil Nadu. He also featured prominently in the list of 40 'star campaigners' for the Congress party during the local body elections in Maharashtra. Currently, Karnataka and Telangana serve as the primary financial and strategic strongholds for the Congress party. Alongside Siddaramaiah and D.K. Shivakumar, Revanth Reddy has emerged as a key face for the Congress, capable of attracting votes in regions across the Hindi belt (northern states) that have significant populations of Telugu voters and migrant workers. Immediately after concluding his engagements in Goa, he traveled to Delhi and is playing a pivotal role in the nationwide protests organized by the Congress against the Election Commission of India regarding irregularities in the deletion of voters. He is at the forefront of taking state-level issues to national platforms. Once a regional leader, Revanth Reddy has now emerged as 'crowd-puller' for the Congress party's national strategists. In regions where the BJP seeks to exploit regional parties to split the vote (such as in Goa), the Congress is effectively leveraging the "Telangana Model of Change" sentiment—a concept closely associated with Revanth Reddy. These developments indicate that Revanth Reddy's voice will carry increasing weight in the All India Congress Committee's (AICC) future decisions. His aggressive oratory style and mass appeal have become key assets in his rise as a 'star campaigner' at the national level. The Congress party is often perceived as being dominated by 'class' or soft-spoken leaders; however, Revanth Reddy's style stands in stark contrast to this image. His aggressive political approach against opponents is injecting new energy into the Congress party nationally. An analysis of this trend reveals several significant insights: the way Revanth Reddy speaks—often standing his ground in states where the BJP holds a strong foothold or even on their own home turf—captures the imagination of the masses and draws huge crowds. At a recent meeting in Goa, he directly targeted Union Home Minister Amit Shah and Prime Minister Modi, challenging them to "show results through action rather than making tall claims"—remarks that energized local Congress cadres. His "punchy" one-liners—such as dubbing Goa CM Pramod Sawant "Property Sawant" and likening the BJP to "Ravana's army"—go viral across mainstream and social media. Such one-liners also appeal to the youth in northern states. Revanth Reddy's speeches never sound like dry lectures; instead, they feel like a direct conversation with the common people. He translates complex national issues—such as environmental concerns, the drug mafia, and land grabbing—into simple yet hard-hitting language that the common man can easily grasp. By beginning his speeches with the declaration that he is the son of an ordinary farmer, he quickly establishes a connection with rural voters in other states. In contrast, top Congress leaders like Rahul Gandhi and Priyanka Gandhi tend to deliver speeches focused on ideology and sensitive political issues. However, the Congress desperately needs a 'rough and tough' leader like Revanth Reddy to counter the 'mass attack' by the BJP or regional parties on the ground. That is precisely why there is huge demand for Revanth Reddy's public meetings in states like Maharashtra and Jharkhand, where elections are underway. In politics, 'mass leaders' possess a greater ability to draw crowds than 'class leaders.' Through his characteristic 'aggression' and 'mass appeal,' Revanth Reddy has emerged not only as the Chief Minister of Telangana but also as a new 'political brand' for the Congress party across the country.

**Revanth Captivates the People of Goa**
A look at his recent visit to Goa clearly reveals how his demeanor and style of speaking resonate with the public. Revanth undertook a special visit to Goa on Sunday, October 11, 2026. Participating as the chief guest in the 'Goy Rakhonn Yatra'—a prestigious campaign organized by the Goa Congress Committee—he leveled sensational allegations against the BJP government there. Revanth Reddy paid tribute to the martyrs at the historic Chieftains' Memorial in the Cuncolim constituency. Subsequently, he personally took part in the long Congress padayatra (foot march) that proceeded from the memorial to the Cuncolim bus stand. Revanth Reddy's speech was a highlight of this 27-day journey, which aims to safeguard Goa's culture, environment, local lands, and identity. Addressing a public meeting, Revanth Reddy launched a scathing attack on Goa Chief Minister Pramod Sawant and the BJP government at the Centre. Alleging that local lands in Goa were being handed over to corporate entities, he mocked Pramod Sawant, calling him "Property Sawant" instead of Pramod Sawant. Revanth Reddy also made a sensational statement claiming that Goa is the source of the drugs being seized in Hyderabad. He lashed out at the BJP government, accusing it of turning Goa into a hub for the drug mafia—essentially a 'drug store.' He questioned why Prime Minister Modi's vision of 'Nasha-mukt Bharat' (Addiction-free India) was not being implemented in Goa. He announced that a special 'Eagle Force' had been established in Telangana to curb the supply of drugs flowing from Goa into the state. He further alleged that Prime Minister Narendra Modi was undermining the voting rights of ordinary citizens by manipulating the Election Commission, adding that they were fighting against this issue in Delhi. Immediately after concluding his padayatra (foot march) and public meeting in Goa on Sunday evening, Revanth Reddy flew directly to the national capital. He traveled to Delhi alongside other Telangana Congress leaders to participate in a massive protest organized by the 'INDIA' alliance against the deletion of voters via the 'SER' process. An analysis of this visit suggests that Revanth Reddy is emerging as a 'star campaigner' within the Congress party's national strategy ahead of the upcoming Goa Assembly elections. Notably, his remarks linking the drug networks originating in neighboring states to Telangana's internal security have sparked a debate at the national level.

**South-North Connectivity**
The Telangana Congress, under the leadership of Revanth Reddy, is at the forefront of meeting the party's needs at the national level. Revanth Reddy previously created a stir nationally by declaring that if the Gandhi family ever faced financial requirements, Telangana Congress workers possessed the capacity and strength to personally raise and contribute between ₹ 1,000 crore and ₹ 10,000 crore through donations. The BJP and BRS parties have been fiercely critical of this fundraising strategy. Beyond just finances, Revanth Reddy has introduced a fresh 'political narrative' on national platforms to appeal to voters in North India. He has raised his voice against the fact that top national positions—such as Prime Minister, President, Home Minister, and Defence Minister—consistently go to leaders from North or West India, while the South does not receive due prominence. Through this, he is implementing a strategy to unite all southern states in support of the Congress. Revanth Reddy has specifically warned that if the number of parliamentary seats is increased based on population, southern states—which have successfully controlled population growth—would lose political significance, while the seat count for northern states would rise. He is spearheading a national-level campaign on this issue, writing letters to Prime Minister Modi and other Chief Ministers from the South. Revanth criticizes the country's development for being overly "Gujarat-centric." The "economic sentiment" he articulates—pointing out that while southern states like Telangana, Tamil Nadu, Karnataka, and Kerala contribute significantly to the national economy through taxes, they face injustice regarding the allocation of funds returned by the Centre—is prompting southern regional parties to reflect on the matter. Speaking at a recent national conference, Revanth Reddy remarked, "We are Dravidians and devotees of Shiva, whereas Northerners are devotees of Rama. The BJP has appropriated Lord Rama for political gain. That is why the Congress struggles in the North but succeeds in the South." These comments have brought to the fore his distinctive new theory regarding the North-South dynamic.

**Rahul's Trusted Troubleshooter**
Telangana Chief Minister A. Revanth Reddy is gaining recognition as a highly trusted "troubleshooter" for Rahul Gandhi's strategies in national politics. Whenever a crisis arises in any state or there is an urgent need to craft a political narrative, the Congress national leadership turns to Revanth Reddy. He responds promptly to calls from Leader of the Opposition in the Lok Sabha Rahul Gandhi and AICC President Mallikarjun Kharge. A testament to the high command's immense faith in him was his decision to shoulder the responsibilities of the Goa Congress—acting as Rahul Gandhi's representative—and ensure the success of the 'Goy Rakhonn Yatra' when Rahul Gandhi could not attend due to protests in Delhi. Revanth Reddy is a leader who delivers a powerful counter-response from the South whenever the BJP or other opposition parties target Rahul Gandhi at the national level. His unwavering loyalty was evident in his remarks during protests at Jantar Mantar in Delhi, where he stated, "Anyone who opposes Rahul Gandhi's ideology or directives will have no political future in Telangana." Revanth is vigorously campaigning on national platforms, asserting that Rahul Gandhi has no personal agenda and that the nation's interests are his top priority. Amidst controversies in Hyderabad regarding the conduct of central government agencies and irregularities in the voters' list (the 'SUR' process), Revanth demonstrated his 'trouble-shooting' capabilities by uniting Telangana Congress MPs, MLAs, and public representatives to stage a massive protest in Delhi on October 12, following a call from the party high command. He is taking the initiative to condemn the unlawful arrests and detentions of Rahul Gandhi and other top Congress leaders at the national level, while simultaneously boosting the morale of the party cadre. Revanth Reddy repeatedly emphasizes that Rahul Gandhi becoming Prime Minister is a historical necessity—both to safeguard constitutional values and to ensure justice for Backward Classes (BC). He is formulating a comprehensive roadmap from the South to position Rahul as the 'INDIA' alliance's Prime Ministerial candidate for the 2029 general elections. Previously, the Congress high command viewed only leaders like Ahmed Patel or D.K. Shivakumar as 'trouble-shooters'; however, Rahul Gandhi now relies on Revanth Reddy—who delivered an emphatic victory for the Congress in the South—as one of his most trusted political lieutenants. The initiative Revanth Reddy demonstrates in countering opponents' strategies at the grassroots level is establishing him as a crucial 'crisis-solver' within the national Congress.

**An Unrivaled Leader in the Telangana Congress**
The rise of A. Revanth Reddy—who once entered the Telangana Congress as a 'migrant leader' (from the TDP) and has now emerged as the party's undisputed supreme leader—is nothing short of a sensation. He transformed the Congress party—long known for the dominance of senior leaders and internal infighting—by bringing it under his firm control and single-handedly steering it to power, thereby becoming an unstoppable force within the state unit. When Revanth Reddy was appointed PCC President, senior Congress leaders like Bhatti Vikramarka, Uttam Kumar Reddy, Jagga Reddy, and V. Hanumantha Rao vehemently opposed the move, attempting to brand him merely as a 'migrant leader.' Instead of engaging in a public war of words with them, Revanth Reddy secured the unwavering support of the party high command (Rahul Gandhi). He ensured that positions were awarded to those who worked hard at the grassroots level, effectively leaving no room for factional politics within the party. Upon assuming power, he pacified the dissenters by appointing Bhatti Vikramarka as Deputy Chief Minister and assigning key ministerial portfolios to seniors like Uttam Kumar Reddy. Today, no senior leader in the Telangana Congress dares to challenge Revanth Reddy's leadership. The primary reason for his unassailable stature is the historic victory achieved under his leadership in the 2023 Assembly elections. Revanth Reddy put an end to BRS chief KCR's decade-long, invincible reign through his aggressive campaign style. By undertaking extensive padyatras (foot marches) covering hundreds of kilometers and holding numerous public meetings across the state, he instilled a sense of confidence among the Congress cadre that victory was within reach. This triumph transformed him from a mere leader into a 'savior' who revived the Congress party. After assuming the role of Chief Minister, Revanth Reddy intensified his aggressive approach. He shattered KCR's stronghold by bringing over ten MLAs, along with several MPs and mayors, from the opposition BRS party into the Congress fold. Furthermore, he significantly increased the Congress party's seat tally in the Lok Sabha elections, effectively preventing the BJP from gaining momentum in Telangana. Revanth's hallmark is his constant political offensive, which leaves the opposition with no opportunity to recover. Rahul Gandhi holds Revanth Reddy in high regard, as he delivered a crucial victory in a key state like Telangana—providing immense financial and political strength to the party—at a time when the Congress was facing a nationwide crisis. Backed by the unwavering support of the party's top leadership in Delhi, Revanth Reddy is able to easily overcome any local dissent that arises; the AICC promptly greenlights every political decision he makes. There was a time when the Congress party was criticized for having "ten leaders and a hundred factions." However, the party has now reached a stage where "Revanth Reddy is the sole leader" defines the Telangana Congress. With mass following at the grassroots level and the backing of the high command in Delhi, it can be said that there is currently no leader within the Telangana Congress capable of challenging Revanth Reddy.

# కృష్ణా జలాల విషయంలో కేసీఆర్‌ది రైతులకు అన్యాయం: మెరుగు సురేష్‌గౌడ్

**కేసీఆర్ ఫ్యామిలీ కోసమే కృష్ణా జలాలకు మరణశాసనం – రోజా ఇంట్లో రొయ్యల పులుసు, చేపల పులుసు తిని ఏపీని రతనాలసీమగా చేస్తానన్న కేసీఆర్ – సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు :**

**సీఎం వ్యాఖ్యలను సమర్థించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మెరుగు సురేష్ గౌడ్ – ఫామ్ హౌస్ కోసమే లిఫ్ట్ ఇరిగేషన్ అంటూ కేసీఆర్ పై ధ్వజం...**

మొగులపల్లి, నేటిధాత్రి:



**కృష్ణా జలాలకు మరణశాసనం రాసింది మామా అల్లుళ్లే..** 2002లో కృష్ణా నది జలాల విషయంలో అప్పటి మామా అల్లుళ్లు కలిసి సంతకాలు చేసి తెలంగాణ రైతులకు మరణశాసనం రాశారని సీఎం ధ్వజమెత్తారు. తెలంగాణ వాటాను ఆంధ్రాకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. అంతేకాదు, కృష్ణా ప్రాజెక్టు నుంచి నీళ్లను డైరెక్ట్ గా కేసీఆర్ ఫామ్ హౌస్ కు మళ్లించేందుకే పంపు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టారని ఆరోపించారు. “ఇది రైతులకు న్యాయమా? కేసీఆర్ కుటుంబానికి న్యాయమా? ఇది ఎక్కడి న్యాయం?” అని నిలదీశారు.

**రోజా ఇంట్లో రొయ్యల పులుసు, చేపల పులుసు...** అప్పటి జగన్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న రోజా గారి ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు, చేపల పులుసు తిని, ఆంధ్రప్రదేశ్ ను రతనాలసీమగా చేస్తానని అన్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. సీఎం వ్యాఖ్యలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు మెరుగు సురేష్ గౌడ్ గారు స్పందిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి గారు కేసీఆర్ చేసిన మోసాలను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నారని అన్నారు. కృష్ణా జలాల్లో జరిగిన కుట్ర, ఫామ్ హౌస్ కోసం నీటి మళ్లింపు, రోజా ఇంట్లో విందు భోజనాల వెనుక ఉన్న అసలు కథను ప్రజలు గమనించాలని కోరారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు షూ సబ్బులు నూనెలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్

సిద్దిపేట, నేటిధాత్రి:




జిల్లా కుక్కునూరు పల్లి మండలం తిప్పారం గ్రామంలో స్థానిక సర్పంచ్ శ్రీ ఆకుల భద్రప్ప ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫామ్స్ ఒక జత బట్టలు సబ్బులు నూనెలు మరియు షూస్ అందివ్వడం జరిగినది ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని గ్రామంలో నిర్వహిస్తున్న పాత్రను పారిశుద్ధ్య విషయంలో వారి చేస్తున్న సేవలను కొనియాడుతూ సిబ్బందిని అభినందించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ ఇశాల నవీన్ వార్డు సభ్యులు తుడుం కనకరాజు దాసరి బాబు శ్రీమతి నేరెళ్ల చంద్రకళ శ్రీమతి ముద్దపురము భారతమ్మ మరియు గ్రామపంచాయతీ పాలకవర్గము సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో చిట్యాల ఉపాధ్యాయులకు చోటు.

చిట్యాల, నేటిధాత్రి:




పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో చిట్యాల మండల ఉపాధ్యాయులకు చోటు లభించింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా ఎమ్. ఝాన్సీరాణి (హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ చల్లగరిగ), కె వానంతి (హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ జడల్ పేట్), కె. శ్రీనివాస్ (జడ్పీహెచ్ఎస్ చిట్యాల), ఎన్. భద్రయ్య (హెచ్ఎం చింతకుంట రామయ్య పల్లి),ఎండీ రహీం పాషా (జడ్పీహెచ్ఎస్ చల్లగరిగ), రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎమ్. విజయసాగర్(ఎంపీపీఎస్ ముచిని పర్తి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చిట్యాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్,సూదం సాంబమూర్తి తెలిపారు. ఎన్నికయిన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ...”సంఘ సభ్యుల సంక్షేమం కోసం,సంఘ బలోపేతం కోసం మరింతగా కృషి చేస్తామన్నారు”. ఈ ఎన్నికకు సహకరించిన పీఆర్టీయు టీఎస్ జయశంకర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి,కుసునపు కిరణ్ కుమార్ మరియు రాష్ట్ర సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సుంకరి బిక్షం గౌడ్,బట్టాపురం మధుసూధన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.

# కోదండ రామాలయంలో ఘనంగా కుంకుమ పూజలు, మహా అన్న ప్రసాద వితరణ.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు..**

కోదాడ, నేటిధాత్రి:



శరన్నవరాత్రులలో భాగంగా సరస్వతి అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో నాగుబండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లలితా సహస్రనామ కుంకుమ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తాంబూలాలను అందజేశారు. అనంతరం సుమారు 2,000 మందికి పైగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి పర్వదినాన అమ్మవారి కరుణా, కటాక్షం కోసం ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు పేదలకు సహాయం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. కీర్తిశేషులు యర్రా వెంకటనారాయణ జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో యర్రా భారతమ్మ కుమారులు యర్రా శ్రీనివాసరావు, యర్రా చంద్రశేఖర్, యర్రా వశిష్ట, బిక్కు మళ్ల నాగభూషణరావు , కొండల్ రెడ్డి, పైడిమర్రి నారాయణరావు, గరిడేపల్లి లక్ష్మణ్ రావు, పందిరి సత్యనారాయణ, గరినే శ్రీధర్, ఓరుగంటి బ్రహ్మం,కోమరగిరి రంగారావు, గాదంశెట్టి శ్రీను,యాద సుధాకర్,యదా శ్రీను, కె. రవి, గరినే శేషగిరిరావు,కోదాడ ఆర్యవైశ్య పుర ప్రముఖులు మరియు అశేష భక్త జనం పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాల్లో ఎర్రబెల్లి.. వరుస పరామర్శలు!

**అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న ఏలూరి కృష్ణమూర్తికి పరామర్శ.. గుండెపోటుతో మృతిచెందిన సోమనర్సయ్య, భీమయ్య కుటుంబాలకు ఓదార్పు....**

**ఎల్బీ తండాలో మృతుల కుటుంబాలకు పరామర్శ.. పెద్దవంగరలో నూతన హెయిర్ కటింగ్ షాప్ ప్రారంభం...**



**పెద్దవంగర, నేటిధాత్రి:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, మృతుల కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పారు. పెద్దవంగర మండలంలో పలు కుటుంబాలను పరామర్శించడంతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన హెయిర్ కటింగ్ షాప్‌ను ప్రారంభించారు.

**కృష్ణమూర్తికి పరామర్శ..** పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏలూరి కృష్ణమూర్తి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



**మృతుల కుటుంబాలకు ఓదార్పు..** పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన కారోబార్ ఓరుగంటి సోమనర్సయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. సోమనర్సయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా చిట్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఇదురు భీమయ్య గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎల్బీ తండాలో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను సైతం కలిసి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

**హెయిర్ కటింగ్ షాప్ ప్రారంభం..** పెద్దవంగర మండల కేంద్రంలో శనిగరం అఖిల్ నూతనంగా ఏర్పాటు చేసిన హెయిర్ కటింగ్ షాప్‌ను ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా, మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, సామాజిక మాధ్యమాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ ఉత్సవాలకు ఎమ్మెల్యే నాగరాజుకు ఆహ్వానం

**హన్మకొండలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన సాగరిక, రమాకాంత్ రెడ్డి**

హన్మకొండ, నేటిధాత్రి:



వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును నేషనల్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సాగరిక, రమాకాంత్ రెడ్డి శుక్రవారం హన్మకొండలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాజీపేటలోని వడ్డేపల్లి ట్యాంక్‌బండ్ వేదికగా నిర్వహించనున్న బతుకమ్మ, రావణ వధ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం వేడుకలు

**గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం అందించాలి...**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...**




**భూపాలపల్లి, నేటిధాత్రి:** చిన్నారుల బాల్యం అంగన్వాడీ కేంద్రాల్లో బలోపేతం అవుతుందని, ప్రతి చిన్నారికి పోషకాహారం అందించి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, స్థానికంగా సహజంగా లభించే పోషక విలువలున్న ఆహార పదార్థాల వినియోగంపై ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంగన్వాడీ, గ్రామపంచాయతీ, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నట్లు కార్యక్రమంలో వివరించారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు విద్యాబోధనతో పాటు ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. జిల్లాలో సొంత భవనాలు లేని అంగన్వాడీ కేంద్రాలను గుర్తించి, అవసరమైన చోట స్థలాలు కేటాయించి, ప్రభుత్వ నిధులతో నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కోరారు. అనంతరం పోషణ ఛాంపియన్ ప్రశంసా పాత్రలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ అధికారులు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నాగారం, నేటిధాత్రి:** నాగారం డివిజన్ శివానందపురి కాలనీలోని దుర్గామాత టెంపుల్ ను సందర్శించి శ్రీ శ్రీ దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చర్లపల్లి జైలు సూపర్డెంట్ ప్రమోద్ మరియు డీఎస్పీ శ్రీను నాయక్ పూజ అనంతరం మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాగారం ఐదవ డివిజన్ చైర్మన్ పంగా శ్రీహరి, వైస్ చైర్మన్ కృష్ణ గారి రవి, సెక్రటరీ ఆనందరావు, గుడి చైర్మన్ సుప్రీత్ రెడ్డి మరియు తదితరు లు పాల్గొన్నారు.

# దుర్గాభవాని మహాన్నదానంలో ఎమ్మెల్యే నాగరాజు



**భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డింపు**

**వరంగల్, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ నగరంలోని 56వ డివిజన్ గోపాలపురంలో నవదుర్గ ఉత్సవ కమిటీ, శ్రీ రేణుక ఎల్లమ్మ ఆర్చ్, శ్రీ రేణుక ఎల్లమ్మ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గాభవాని మహాన్నదాన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజును శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. భక్తులతో ఆప్యాయంగా మెలుగుతూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను చూసి నిర్వాహకులు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ అధ్యక్షుడు కొంకా హరిబాబు, రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ నాయకులు చింత రమేష్, మర్రి ప్రభాకర్, ఐలన్న, కృష్ణమూర్తి, సంధ్య, విజయ్ సూర్య, శ్రీను, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణ మండలిలో కన్నుల పండువగా బతుకమ్మ సంబురాలు!

**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలు....**

**సంప్రదాయ వస్త్రధారణలో మహిళా ఉద్యోగుల ఆటపాటలు.. పూల పరిమళాలతో కళకళలాడిన సనత్‌నగర్ ప్రధాన కార్యాలయం...**

**ప్రకృతి పరిరక్షణే బతుకమ్మ సందేశం.. పర్యావరణహితంగా పండుగలు జరుపుకోవాలని ఉద్యోగుల పిలుపు...**

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా జరిగాయి. సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కార్యాలయంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. దేవీ శరన్నవరాత్రుల ఆధ్యాత్మిక వాతావరణంలో తెలంగాణ పూల పండుగ వైభవం ఉట్టిపడింది.

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా జరిగాయి. సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కార్యాలయంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. దేవీ శరన్నవరాత్రుల ఆధ్యాత్మిక వాతావరణంలో తెలంగాణ పూల పండుగ వైభవం ఉట్టిపడింది.



**ప్రకృతిని కాపాడుకోవడమే పండుగ స్ఫూర్తి...** ఈ సందర్భంగా సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శకుంతల మాట్లాడుతూ, కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రజల్లో పెంపొందించడమే లక్ష్యంగా సహజసిద్ధమైన పూలు, ఆకులతో బతుకమ్మలను పేర్చి సంబురాలు నిర్వహించినట్లు వివరించారు. బతుకమ్మ పుట్టుకకు సంబంధించి అనేక జానపద కథలు, విశ్వాసాలు ఉన్నప్పటికీ, ‘బతుకు.. బతుకనివ్వు’ అనే జీవన సూత్రమే ఈ పండుగ అందించే గొప్ప సందేశమని పేర్కొన్నారు. మన మనుగడకు ఆధారమైన ప్రకృతిని కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించగలమని అన్నారు.



**పర్యావరణహిత పండుగలకు ప్రాధాన్యం....** మట్టి గణపతుల పంపిణీ, పర్యావరణహిత బతుకమ్మ వేడుకలు, గ్రీన్ దీపావళి వంటి కార్యక్రమాల ద్వారా కాలుష్య నియంత్రణ మండలి ప్రతి ఏటా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తోందని శకుంతల తెలిపారు. ప్రకృతిని ఆరాధించే పండుగలను నిర్వహించడంతోపాటు జలవనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. పండుగల సమయంలో పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**జలవనరుల్లో వ్యర్థాలు కలవకుండా చూడాలి....** తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుణ మాట్లాడుతూ, బతుకమ్మ వేడుకలను సహజసిద్ధమైన పూలతో, ప్లాస్టిక్ అలంకరణలకు దూరంగా పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ప్లాస్టిక్ కవర్లు, అనవసర అలంకరణ సామగ్రి, ఇతర వ్యర్థాలు నీటిలో కలవకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే ప్రకృతిని పరిరక్షించే బాధ్యతను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులతోపాటు టీజీపీసీబీ ఇంజినీరింగ్, శాస్త్రీయ, పరిపాలన, ఖాతాల విభాగాలకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా!



**●పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బకాయిల విడుదలకు కృషి చేస్తా**

**●పోలీసు సిబ్బందికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ**

వరంగల్, నేటిధాత్రి:

పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బందికి రావాల్సిన పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బకాయిలు, అదనపు అలవెన్సులు, సరెండర్ సెలవుల బకాయిల విడుదలకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

వరంగల్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు కొండా కర్ణాకర్ ఆధ్వర్యంలో ప్రతినిధులు సుబేదారి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. పోలీసు సిబ్బందికి సంబంధించిన వివిధ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బకాయిలు, అదనపు అలవెన్సులు, సరెండర్ సెలవులకు సంబంధించిన మొత్తాలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు.. పోలీసు సిబ్బంది సమస్యలు తనకు తెలుసని, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిల విడుదల అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని చెప్పారు. పోలీసుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు సంబంధించిన అంశాల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు కొండా కర్ణాకర్‌తో పాటు నరేష్, మహేందర్ యాదవ్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై కేసుల నమోదుకు ముందు సమగ్ర విచారణ చేయాలి

**డీజీపీ కార్యాలయంలో ఐపీఎస్ అధికారి చంద్రశేఖర్ రెడ్డికి డా. పెరుమాండ్ల రామకృష్ణ వినతి**



హైదరాబాద్, నేటిధాత్రి:

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులపై కేసులు నమోదు చేసే ముందు వాస్తవ పరిస్థితులు, వారి ప్రమేయం, అందుబాటులో ఉన్న ఆధారాలను సమగ్రంగా పరిశీలించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డా. పెరుమాండ్ల రామకృష్ణ కోరారు. ఈ మేరకు అక్టోబర్ 16న డీజీపీ కార్యాలయంలో ఐపీఎస్ అధికారి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

### అమాయకులకు అన్యాయం జరగకుండా చూడాలి..

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అమాయకులు అనవసరంగా కేసుల్లో ఇరుక్కోకుండా ఉండేందుకు ఫిర్యాదులోని అంశాలను, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. చట్టపరమైన ప్రక్రియను అనుసరిస్తూనే వాస్తవాలను నిర్ధారించుకోవడం ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

### సానుకూలంగా స్పందించిన అధికారి..

రామకృష్ణ అందజేసిన వినతిపై చంద్రశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అంశాల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారి హామీ ఇచ్చినందుకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

### దళిత, గిరిజన సంక్షేమానికి కృషి చేయాలి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వి. నరేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు దళితులు, గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని రామకృష్ణ పేర్కొన్నారు. అదే సమయంలో కొందరు పోలీసు అధికారుల చర్యల కారణంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అటువంటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టపరమైన రక్షణతో పాటు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అనారోగ్యంతో ఆసుపత్రిలో కాంగ్రెస్ నేత.. ఆర్థిక సాయం అందించిన నిమ్మని శేఖర్ రావు

**రూ.10 వేల తక్షణ సాయం.. రవీందర్ వైద్య ఖర్చులకు దాతల సహకారం కోరిన కుటుంబ సభ్యులు**



ఏకశిల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వడ్లకొండ గ్రామానికి చెందిన రవీందం



రవీందర్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది నిమ్మని శేఖర్ రావు

పర్వతగిరి, నేటిధాత్రి:

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకుడు నరకుడు రవీందర్ కుటుంబానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది నిమ్మని శేఖర్ రావు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన రవీందర్ ప్రస్తుతం బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఏకశిల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వడ్లకొండ గ్రామానికి చెందిన రవీందర్ పర్వతగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రెండు రోజుల క్రితం అధిక రక్తపోటుతో అస్వస్థతకు గురికావడంతో ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతుండటంతో వైద్య ఖర్చుల భారం కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది.

ఈ విషయం తెలుసుకున్న నిమ్మని శేఖర్ రావు స్పందించి రవీందర్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో ఆదుకున్నందుకు కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

### తోటి నాయకుడికి అండగా నిలుద్దాం..

పార్టీ కోసం కష్టపడిన నాయకుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మానవతా దృక్పథంతో స్పందించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి రవీందర్ త్వరగా కోలుకునేందుకు తోడ్పడాలని కోరుతున్నారు.

### వైద్య ఖర్చులకు దాతల సహకారం కోరుతూ..

రవీందర్‌కు వైద్య చికిత్స కొనసాగుతున్న నేపథ్యంలో మరింత ఆర్థిక సహాయం అవసరమని కుటుంబ సభ్యులు తెలిపారు. దాతలు ముందుకొచ్చి తమకు తోచినంత సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తోటి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా అండగా నిలిస్తే ఈ క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబానికి కొంత ఊరట లభిస్తుందని పేర్కొన్నారు.

# పంచాయతీ నిధుల లెక్కలు ఇక ప్రజల చేతుల్లోనే!

**'మేరీ పంచాయత్' యాప్‌తో గ్రామ పాలనపై నిఘా**

**●నిధుల కేటాయింపు నుంచి ఖర్చుల వరకు వివరాలు.. అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకునే అవకాశం**

**●అవకతవకలు కనిపిస్తే ఆధారాలతో ఫిర్యాదు.. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక పాలనకు బాట**



హైదరాబాద్, నేటిధాత్రి:

గ్రామ పంచాయతీలకు ఎన్ని నిధులు వచ్చాయి? ఏ పథకం కింద ఎంత మొత్తం మంజూరైంది? ఏ పనికి ఎంత ఖర్చు చేశారు? గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఏ దశలో ఉన్నాయి? పంచాయతీ ఖాతాల్లో నిధుల వినియోగం ఎలా సాగుతోంది? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడానికి ఇక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డిజిటల్ వేదిక అందుబాటులోకి వచ్చింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'మేరీ పంచాయత్' యాప్ గ్రామ పాలనకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరువ చేస్తోంది. నిధుల వివరాలు, అభివృద్ధి ప్రణాళికలు, పనుల పురోగతి, ప్రజాప్రతినిధుల వివరాలు, వివిధ ప్రభుత్వ పథకాల సమాచారం వంటి అంశాలను మొబైల్ ఫోన్ ద్వారా పరిశీలించే అవకాశం కల్పిస్తోంది.

### నిధుల లెక్కలు తెలుసుకోవచ్చు..

గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆర్థిక వివరాలు ఈ యాప్‌లో కీలకమైన అంశం. పంచాయతీ బడ్జెట్, అందిన ఆదాయం, నిధుల లభ్యత, చెల్లింపులు, ఖర్చులు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన అందుబాటులో ఉన్న సమాచారం వంటి వివరాలను పరిశీలించవచ్చు. ప్రభుత్వ పథకాల వారీగా నిధుల వినియోగం, ఆర్థిక సంవత్సరాల వారీగా నమోదైన వివరాలను కూడా తెలుసుకోవచ్చు. అయితే ప్రతి పంచాయతీకి సంబంధించిన అన్ని వివరాలు ఒకే స్థాయిలో అందుబాటులో ఉంటాయని భావించకూడదు. సంబంధిత పంచాయతీ, శాఖలు నమోదు చేసిన సమాచారం ఆధారంగానే వివరాలు కనిపిస్తాయి.

### ఏ పని ఎక్కడ జరుగుతోంది?

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ఏ పనులకు ప్రాధాన్యం ఇచ్చారు? ఏ పనులు ప్రారంభమయ్యాయి? ఏవి పూర్తయ్యాయి? మరికొన్ని ఏ దశలో నిలిచిపోయాయి? వంటి వివరాలను యాప్ ద్వారా పరిశీలించవచ్చు. రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి స్థానిక సమస్యలకు సంబంధించిన సమాచారం, అందుబాటులో ఉన్న పనుల వివరాలు, వ్యయాలు, ఛాయాచిత్రాలను పరిశీలించే అవకాశం ఉంది. దీంతో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ప్రజలు పరిశీలించి, రికార్డుల్లో నమోదైన వివరాలతో పోల్చుకోవచ్చు.

### ఫిర్యాదులకు డిజిటల్ వేదిక..

గ్రామంలో పారిశుద్ధ్య లోపాలు, చెత్త తొలగింపు సమస్యలు, వీధి దీపాలు పనిచేయకపోవడం, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు, అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలు వంటి సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు యాప్‌లో సదుపాయాలు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులకు సమస్య ఉన్న ప్రదేశం నుంచే భౌగోళిక గుర్తింపుతో కూడిన ఛాయాచిత్రాలను జతచేసే అవకాశం కల్పించారు. ఫిర్యాదు నమోదు చేసిన తర్వాత దాని స్థితిని అనుసరించే సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఈ విధానం వల్ల సమస్య ఎక్కడ ఉందో సంబంధిత అధికారులకు స్పష్టంగా తెలియజేయవచ్చు.

### గ్రామసభల నుంచి అభివృద్ధి ప్రణాళికల వరకు..

గ్రామసభల సమావేశాలు, వాటి అజెండాలు, నిర్ణయాలు, పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడం ద్వారా గ్రామ పాలనలో ప్రజలు మరింత చురుగ్గా పాల్గొనే అవకాశం ఉంది. గ్రామానికి అవసరమైన పనులను ప్రతిపాదించడం, ప్రణాళికలోని పనులపై అభిప్రాయాలు తెలియజేయడం, పూర్తయిన పనులపై సమీక్ష చేయడం వంటి అంశాలకు ఈ వేదిక ఉపయోగపడుతుంది. గ్రామ అభివృద్ధి అనేది కేవలం ప్రజాప్రతినిధులు, అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో సాగాల్సిన ప్రక్రియ అనే భావనకు ఈ యాప్ ప్రాధాన్యం ఇస్తోంది.

### పారదర్శకతకు బలం.. జవాబుదారీతనానికి దోహదం

పంచాయతీ నిధులు, ఖర్చులు, పనుల వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండటం వల్ల ఆర్థిక నిర్వహణను పరిశీలించడం సులభమవుతుంది. రికార్డుల్లో నమోదైన ఖర్చులకు, క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు మధ్య తేడాలు కనిపిస్తే సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు ప్రజలకు అవకాశం ఉంటుంది. అభివృద్ధి పనుల నాణ్యతపై సందేహాలున్నా, నిధుల వినియోగంలో లోపాలు ఉన్నట్లు అనిపించినా అందుబాటులో ఉన్న ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చు. ఈ సమాచారం సామాజిక తనిఖీలకు, ఆడిట్ ప్రక్రియలకు కూడా ఉపయోగపడుతుంది.

అయితే యాప్‌లో సమాచారం కనిపించడమే అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ కాదు. అలాగే ఫిర్యాదు చేసినంత మాత్రాన చర్యలు ఆటోమేటిక్‌గా తీసుకున్నట్లు కాదు. ఫిర్యాదుల పరిశీలన, అధికారుల విచారణ, సంబంధిత రికార్డుల ధ్రువీకరణ ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయి. అందువల్ల డిజిటల్ సమాచారాన్ని బాధ్యతాయుతంగా వినియోగించడం కీలకం.

### ప్రజలు ఎలా ఉపయోగించుకోవాలి?

మేరీ పంచాయత్ యాప్‌ను అధికారిక వేదిక ద్వారా పొందుపరచుకుని, అందులో సూచించిన విధంగా నమోదు లేదా ప్రవేశ ప్రక్రియను పూర్తి చేయాలి. అనంతరం రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ వివరాలను ఎంచుకుని అందుబాటులో ఉన్న సమాచారాన్ని పరిశీలించవచ్చు. పంచాయతీ నిధులు, ఆర్థిక వివరాలు, అభివృద్ధి పనులు, గ్రామసభ నిర్ణయాలు, ఫిర్యాదుల విభాగాలను విడివిడిగా పరిశీలించడం ద్వారా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిపై స్పష్టత పొందవచ్చు.

యాప్‌లో సమాచారం అందుబాటులో లేకపోయినా, వివరాలు అసంపూర్ణంగా ఉన్నా సంబంధిత పంచాయతీ కార్యాలయాన్ని లేదా అధికారిక సహాయ కేంద్రాన్ని సంప్రదించాలి. అవసరమైతే సంబంధిత నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం ద్వారా రికార్డులను కోరవచ్చు.

### ప్రజల చేతుల్లో పర్యవేక్షణాధికారం

గ్రామ పంచాయతీల్లో పారదర్శకత పెరగాలంటే నిధుల వివరాలు అందుబాటులో ఉండటంతో పాటు వాటిని ప్రజలు పరిశీలించడం, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ఫిర్యాదులపై చర్యలు జరిగేలా అనుసరించడం కూడా అవసరం. మేరీ పంచాయత్ వంటి డిజిటల్ వేదికలు ఈ ప్రక్రియకు తోడ్పడతాయి. గ్రామానికి వచ్చిన ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చయింది? చేపట్టిన పనులు ఎంతవరకు పూర్తయ్యాయి? ప్రజలకు అందాల్సిన సేవలు అందుతున్నాయా? అనే అంశాలపై ప్రజల్లో అవగాహన పెరిగితే స్థానిక పాలనలో జవాబుదారీతనం బలపడుతుంది.

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**పేదలకు విద్య,వైద్యం ఉపాధి కల్పిస్తున్న ప్రజా వైద్యుడు రామకృష్ణ!**



**●కే మ్యాక్స్,రామకృష్ణ ట్రస్టుతో పేదలకు చేయూత!**

**●డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే మరింత ప్రజా సేవ!**

**●సీఎం,మంత్రులు,గవర్నర్ దృష్టి సారించాలి!**

**●కే మ్యాక్స్ డైరెక్టర్ నాంపెల్లి లక్ష్మీ డిమాండ్!**



హన్మకొండ, నేటిధాత్రి:

విద్యా, వైద్య, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ విద్యావేత్త,సామాజికవేత్త, ప్రజా వైద్యుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కాకతీయ మ్యూచివల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్ ) డైరెక్టర్ నాంపెల్లి లక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హన్మకొండలో కేమాక్స్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ రామకృష్ణ ఎన్నో ఏళ్లుగా విద్యార్థులకు,రోగులకు, పేద ప్రజలకు,సమాజానికి చేస్తున్న సేవలు అమోఘమని,అలాంటి మేధావులు శాసన మండలిలో ఉంటే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎంతో మందికి ఉచిత వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడారని,అదే క్రమంలో సామాజిక అసమానతలపై రాష్ట్ర వ్యాప్తంగా అలుపెరుగని పోరు చేస్తూ సమసమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారని ఆమె కొనియాడారు.తనకు చెందిన రామకృష్ణ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తూ కే మ్యాక్స్, రామకృష్ణ ట్రస్టు ద్వారా పేదలకు విద్య, వైద్యం, ఉపాధి,సహకార రంగాలలో డాక్టర్ రామకృష్ణ చేయూత అందిస్తున్నారని గుర్తు చేశారు. వైద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు,రోగుల ఇబ్బందులతో పాటు ఇతర సామాజిక సమస్యలపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన మండలిలో ప్రభుత్వానికి ఉపయోగపడుతుందని, విద్య,వైద్యం, ఉపాధి, సహకార రంగాలలో చేస్తున్న కృషిని బట్టి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి పూర్తిగా అర్హుడని స్పష్టం చేశారు. కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,గవర్నర్ చొరవ తీసుకుని ఆయనకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కే మ్యాక్స్ సభ్యులు గుడికందుల లలిత,రాగళ్ళ చంద్రకళ,చిటికెన లక్ష్మీ,పున్నం సంధ్య,నాగనబోయిన స్వరూప,పోసాల రిత్విక,కొమ్మోజు కవిత తదితరులు పాల్గొన్నారు

# మట్టి తవ్వకాన్ని అడ్డుకున్న గ్రామస్థులు

**పిట్టకాళ్ళ బోడు మట్టి తవ్వకాన్ని నిలిపివేయాలి!**

**●పర్యావరణం, వృక్ష సంపద, వన్య ప్రాణులను సంరక్షించాలి!**

**●తవ్వకానికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలి!**

**●గతంలో ఈ భూమిని దళితులకు, స్మశాన వాటిక కు ఇచ్చిన ప్రభుత్వం!**

**●గ్రీన్ ఫీల్డ్ హైవేకు చెరువు మట్టిని వాడుకోండి!**

**●అభివృద్ధి పేరుతో విధ్వంసం తగదు!**

**●సహజ వనరులను కాపాడకుంటే భవిష్యత్తు తరాల మనుగడ కష్టం!**

**●స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, 3 గ్రామాల సర్పంచులు వెంటనే దృష్టి సారించాలి!**

**●ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్!**





ఆత్మకూరు, నేటిధాత్రి:

నాగపూర్ నుండి విజయవాడకు వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి పిట్ట కాళ్ల బోడు నుండి మట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు,అఖిలపక్ష నాయకులు,ప్రజా సంఘాల నేతలు శుక్రవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ మండలంలోని పెద్దాపూర్ శివారులోని అక్కంపేట-నాగయ్యపల్లి గ్రామాల సరిహద్దులో సర్వే నెంబర్ 950 లో 9 ఎకరాల 35 గుంటల విస్తీర్ణంతో పిట్టకాళ్ళ బోడు విస్తరించి ఉన్నదని,ఇది కేవలం మట్టి,రాళ్ళ దిబ్బ మాత్రమే కాదని,3 గ్రామాల పర్యావరణానికి గుండెకాయ లాంటిదని పేర్కొన్నారు. దీనిపై రకరకాల చెట్లు,పక్షులు, వన్యప్రాణులు,జీవరాసులు అధిక సంఖ్యలో ఉన్నాయని,3 గ్రామాలకు సహజ వనరుల కేంద్రంగా ఈ బోడు నిలుస్తుందని తెలిపారు. 2012లో అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ పచ్చ తోరణం కింద ఇందులో నుండి 6 ఎకరాలను దళిత వితంతువులకు పండ్ల తోటల పెంపకం కోసం ఇవ్వగా మిగిలిన స్థలంలో కేసిఆర్ ప్రభుత్వం నాగయ్య పల్లి గ్రామ బీసీ స్మశాన వాటికతో పాటు, డంపింగ్ యార్డ్ నిర్మించిందని వివరించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి అనుమతుల పేరుతో దీనిని తవ్వేస్తే భూగర్భ జలాలు అడుగంటి,భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి వస్తుందని, పర్యావరణ సమతుల్యత లోపిస్తుందని,కాలుష్యం పెరుగిపోతుందని భవిష్యత్తు తరాల మనుగడకు పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాల వలన బీసీల స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ తో పాటు దళిత వితంతువుల ఉపాధికి కూడా తీరని నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. అభివృద్ధి పేరుతో సహజ వనరులను విధ్వంసం చేయడం సరైంది కాదని,రోడ్డు నిర్మాణానికి కావాలంటే మూడు గ్రామాల పరిధిలో వందల ఎకరాలతో విస్తరించి ఉన్న చెరువుల్లోని మట్టిని తరలించినట్లయితే రెండు రకాల ప్రయోజనాలు ఉంటాయని ఆ దిశగా ఆలోచించాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, అధికారులు,3 గ్రామాల సర్పంచులు దృష్టి సారించి వెంటనే తవ్వకాలు ఆపాలని లేకుంటే 3 గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ పోగుల సుకునాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నేరేళ్ళ బస్వారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జినుక అశోక్, గ్రామ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గిన్నారపు భాస్కర్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మాదాసి దేవరాజు,ఎమ్మార్పీఎస్ గామ అధ్యక్షుడు మాదాసి ఎర్ర సూరయ్య, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు మాదాసి కృష్ణ, గ్రామ అధ్యక్షుడు మాదాసి రాజు, సామాజిక కార్యకర్త మాదాసి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.

**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999